RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in

సంపుటి - 13 సంచిక - 383 | 23 శనివారం మే 2026 | ఎడిటర్: బట్టు లక్ష్మీ నారాయణ | పేజీలు - 6 వెల రూ 5 /--

## మహిళా సంఘాలకు రుణాలపై భట్టివిక్రమార్క శుభవార్త



మహిళా స్వయం సహాయక సంఘాలకు ఇచ్చే వడ్డీలేని రుణాలను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచనున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క చెప్పారు. ప్రజాభవన్‌లో 49వ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మల్లుభట్టి విక్రమార్క మాట్లాడుతూ, సంక్షేమ పథకాలు, ఆర్థిక స్వావలంబన, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, మహిళా సాధికారత, మూసీ పునరుజ్జీవనం వంటి అంశాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని అన్నారు. వ్యవసాయ రంగానికి సంబంధించి లక్ష్యాలను మించి బ్యాంకులు రుణాలు ఇస్తున్నాయని ఆయన హర్షం వ్యక్తం చేశారు. పారిశ్రామిక రంగంలో దేశంలోనే అత్యంత వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి అన్నారు. ఈ క్రమంలో సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలు, మహిళలు, దళిత, గిరిజన, యువ పారిశ్రామికవేత్తలకు రుణాల పంపిణీపై బ్యాంకులు మరింత దృష్టి పెట్టాలని అన్నారు.

### కిడ్నీ మార్పిడిలో

# నిమ్స్ రికార్డు..

### వైద్యులను అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ నగరంలోని నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) యూరాలజీ విభాగం వైద్య చరిత్రలో అరుదైన మైలురాయిని అందుకుంది. ఇప్పటివరకు 2,000 కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తి చేసి రికార్డు సృష్టించింది. ఈ చారిత్రక ఘనతను సాధించిన నిమ్స్ వైద్య బృందాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

ఈ ఘనతతో నిమ్స్ ఆసుపత్రి.. కిడ్నీ మార్పిడులలో దక్షిణ భారతదేశంలో మొదటి స్థానంలో, దేశవ్యాప్తంగా మూడో స్థానంలో నిలిచింది. దేశంలో గుజరాత్‌లోని ఐకేడీఆర్‌సీ ప్రథమ స్థానంలో, లూధియానా క్రిస్టియన్ మెడికల్ కాలేజీ ద్వితీయ స్థానంలో ఉన్నాయి. నిమ్స్‌లో జరిగిన ఈ 2,000 ఆపరేషన్లలో 1,900 మంది (95 శాతం) రాజీవ్ ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఉచితంగా కిడ్నీ మార్పిడి చేయించుకోవడం గమనార్హం.

గడిచిన మూడు సంవత్సరాల నాలుగు నెలల కాలంలోనే నిమ్స్ వైద్యులు 500 కిడ్నీ మార్పిడులు పూర్తి చేశారు. కిడ్నీ బాధితులకు విశేష సేవలు అందిస్తూ, వారి పాలిట వరంగా నిలుస్తున్న నిమ్స్ వైద్య బృందానికి ముఖ్యమంత్రి ప్రశంసలు తెలిపారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ పేదలకు అత్యాధునిక వైద్యాన్ని అందించడంలో నిమ్స్ ఆదర్శంగా నిలుస్తోందని ఆయన కొనియాడారు.



## మండుతున్న ఎండలు, ఉక్కపోతతో హైదరాబాద్ ఉక్కిరిబిక్కిరి



తెలుగు రాష్ట్రాల్లో భానుడి భగభగలతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఎండ వేడిమికి అనేక ప్రాంతాలు అగ్నిగుండంలా మారాయి. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో వడదెబ్బ కారణంగా నిన్న 22 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం సమయంలో బయటకు రావొద్దని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో కూడా అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. నిన్న పల్నాడు జిల్లాలో ఉష్ణోగ్రతలు 48 డిగ్రీలు దాటినట్లు వాతావరణ శాఖ తెలిపింది. పిడుగురాళ్ల వంటి చోట ఉష్ణోగ్రత అత్యధికంగా నమోదయింది. బాపట్ల జిల్లా వేటపాలెం, ప్రకాశం జిల్లా అద్దంకి తదితర ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 47 డిగ్రీలు నమోదయ్యాయి. ఏపీలోని 200 మండలాల్లో 44 డిగ్రీలకు పైగా, 150 మండలాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. తెలంగాణలో రోహిణికార్తె కంటే ముందే ఎండలు మండిపోతున్నాయి. ఈరోజు ఖమ్మం జిల్లాలో అత్యధికంగా 46 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. నిజామాబాద్, ఆదిలాబాద్, హన్మకొండ, రామగుండం, భద్రాచం తదితర ప్రాంతాల్లో 44 డిగ్రీలస ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. తెలంగాణలోని దాదాపు అన్ని జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటాయి. హైదరాబాద్ నగర ప్రజలు వడగాలులు, ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. హైదరాబాద్ నగరంలో 42 నుంచి 43 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రత నమోదైంది.

## బండి భగీరథ్ అరెస్టు విషయంలో రేవంత్ రెడ్డి అలా, బండి సంజయ్ ఇలా : కేటీఆర్ విమర్శలు



బండి భగీరథ్ లొంగిపోయాడని కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ చెబితే, పోలీసులే అరెస్టు చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆయన లొంగుబాటు అంటే, ఈయన అరెస్టు అని చెప్పడం విడ్డూరమని అన్నారు. ఇద్దరు తోడు దొంగలని, వారు కలిసి డ్రామాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డికి హైట్ ఒక్కటే తక్కువ అనుకున్నానని, కానీ బుర్ర కూడా తక్కువేనని ఎద్దేవా చేశారు. బండి భగీరథ్‌కు ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నాలు చేశారని, కానీ హైకోర్టులో అనుకూలంగా తీర్పు రాలేదని కేటీఆర్ తెలిపారు. ఒక అమ్మాయికి అన్యాయం జరిగితే ఆ అమ్మాయి వివరాలు బయటపెట్టింది బీజేపీవారే అన్నారు. పేట్ బషీరాబాద్‌లో 15 మందిపై కేసులు నమోదయ్యాయని, వారంతా బీజేపీవారే అన్నారు. ఇటీవల ప్రధాని నరేంద్రమోదీ తెలంగాణ పర్యటనకు వచ్చి చావు కబురు చల్లగా చెప్పారని విమర్శించారు. రైతులు యూరియా ఉపయోగించడం తక్కువ చేయాలని, ప్రజలు బంగారం కొనుగోలు తగ్గించాలని చెప్పారని గుర్తు చేశారు. ఇప్పటికే కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నంత కాలం వచ్చే సీజన్‌లో కూడా రైతులకు ఇబ్బంది తప్పదని అన్నారు. రాష్ట్రంలో గన్నీ బ్యాగులు దొరకడం లేదు కానీ గన్‌లు మాత్రం బాగా దొరుకుతున్నాయని కేటీఆర్ విమర్శించారు.

### బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే

# ఫ్యూచర్ సిటీ రద్దు చేస్తాం

### : హరీశ్ రావు

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ఫ్యూచర్ సిటీ' ప్రాజెక్ట్‌పై బీఆర్ఎస్ కీలక నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న ఆయన అక్కడ జరిగిన ఓ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని ప్రకటించారు. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

**భూములను రైతులకు ఇచ్చేయాలి**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన 'ఫార్మా సిటీ'ని మళ్లీ పునరుద్ధరిస్తామని హరీశ్ తెలిపారు. ఫార్మా సిటీ కోసం తాము 16 వేల ఎకరాల భూసేకరణ చేశామన్నారు. దానికి కేంద్ర పర్యావరణ శాఖ నుంచి అన్ని క్లియరెన్సులు కూడా వచ్చాయని వెల్లడించారు. ఏ ఉద్దేశంతోనైతే రైతుల దగ్గర నుంచి భూములు తీసుకున్నామో దానికి భిన్నంగా భూమిని వేరే అవసరాల కోసం వాడితే ఆ ల్యాండ్‌ను తిరిగి రైతులకే ఇచ్చేయాలని చట్టం చెబుతోందని తెలిపారు. ఫార్మా సిటీని రద్దు చేసి వేరే ప్రాజెక్ట్ పెడితే చట్ట ప్రకారం ఆ భూములను రైతులకు వెనక్కి ఇచ్చేయాల్సి ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ పేరుతో కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తోందని విమర్శించారు.


**కోర్టులో ప్రభుత్వం అబద్ధాలు**

ఫార్మా సిటీని రద్దు చేయడం లేదని రేవంత్ సర్కార్ హైకోర్టులో కేసు విచారణ సందర్భంగా అబద్ధాలు చెప్పిందని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఓవైపు కోర్టుకు ఫార్మా సిటీ కొనసాగిస్తామని చెబుతూనే మరోవైపు



ఫ్యూచర్ సిటీ అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం డ్రామాలు ఆడుతోందని మండిపడ్డారు. ఫార్మా సిటీ ద్వారా లక్షలాది మంది యువతకు ఉద్యోగావకాశాలు వస్తాయని చట్ట ప్రకారం దాన్నే కొనసాగించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

## తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి రాజీనామా



I would like to thank the Government of Telangana for giving me the opportunity to serve as the Chairperson of the Telangana Education Commission.

As we have completed the task of submitting a comprehensive report on education with recommendations, I am submitting my resignation to the post of Chairperson, Telangana Education Commission.

Yours sincerely

22/5


(Akunuri Murali, IAS retd)

తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్మన్ పదవికి ఆకునూరి మురళి రాజీనామా చేశారు. ఆయన పదవీకాలం మరో నాలుగు నెలలు ఉంది. కానీ ఆయన ముందుగానే రాజీనామా చేయడం గమనార్హం. ఈ మేరకు ఆయన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి రాజీనామా పత్రాన్ని పంపించారు. తనకు ఇచ్చిన బాధ్యతను పూర్తి చేశానని ఆయన తన రాజీనామా పత్రంలో పేర్కొన్నారు. తనకు అప్పగించిన బాధ్యత పూర్తి కావడంతో రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థ బలోపేతం, సంస్కరణల కోసం ప్రభుత్వం విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేసి, దానికి ఛైర్మన్‌గా ఆకునూరి మురళిని నియమించింది. అయితే పదవీ కాలం ముగియడానికి నాలుగు నెలల ముందుగానే ఆయన అకస్మాత్తుగా రాజీనామా చేయడం గమనార్హం.

## సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్‌కు తీవ్ర వ్యతిరేకత కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పణ.

### భూమి కేటాయిస్తే రాజీనామాలకు సిద్ధం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హెచ్చరిక

( హైదరాబాద్ ఎస్టేట్ మహేశ్వరం ప్రతినిధి కృష్ణ చారి మే 22:)
సిద్ధాపూర్‌లో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ ఏర్పాటు అంశం రంగారెడ్డి జిల్లా రాజకీయ,ప్రజా వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది.కొంగరకలాన్‌లో జరిగిన “ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక” జిల్లా స్థాయి సమావేశంలో ఈ సమస్య ప్రధాన అంశంగా మారింది. కొత్తూరు మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు కలసి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి వినతిపత్రం సమర్పించి,డంపింగ్ యార్డ్ కోసం భూమి కేటాయింపును వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తీవ్రంగా స్పందిస్తూ,ప్రజల ఆరోగ్యం,భవిష్యత్తును పణంగా పెట్టే నిర్ణయాలు తీసుకుంటే తామంతా రాజీనామాలకు కూడా వెనుకాడమని హెచ్చరించారు.సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,స్థానిక ప్రజాప్రతినిధులు ప్రజాభిప్రాయాన్ని గౌరవించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు.సిద్ధాపూర్ పరిసర ప్రాంతాల్లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల పర్యావరణ కాలుష్యం,ప్రజల ఆరోగ్య సమస్యలు పెరుగుతాయని ఆందోళన



వ్యక్తమవుతోంది.ప్రజల అభీష్టానికి విరుద్ధంగా ఏ నిర్ణయం తీసుకోరాదని,వెంటనే ఈ ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని ప్రజాప్రతినిధులు ఏకగ్రీవంగా డిమాండ్ చేశారు.

## జూబ్లీహిల్స్ పెద్దమ్మతల్లికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పూజలు



హైదరాబాద్, మే 22: జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లికి కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీజేపీ కల్చరల్ కన్వీనర్ పి.వెంకటేశ్వర్ ముదిరాజ్ నేతృత్వంలో పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో జూబ్లీహిల్స్ పెద్దమ్మతల్లి గుడికి తరలివెళ్లి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు సురేందర్ రెడ్డి, ఇ.శ్రీనివాస్ రాజ్, పి.వెంకటేశ్వర్ ముదిరాజ్, ఓబీసీ నిజాంపేట అధ్యక్షుడు నాగరాజు. సుభాషిణి, సారంగపాణి, తదితరులు పాల్గొన్నారు. ప్రత్యేక పూజలకు అహ్వానించిన కేంద్రమంత్రి కిషన్రెడ్డికి ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వివోఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### =తెలంగాణ పంచాయతీరాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెన్నపల్లి పద్మకృష్ణ

( హైదరాబాద్ ఎస్టేట్ మహేశ్వరం ప్రతినిధి కృష్ణ చారి మే 22:)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో... మాణిక్యమ్మ గూడా సర్పంచ్, తెలంగాణ పంచాయతీరాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెన్నపల్లి పద్మకృష్ణ మాట్లాడుతూ.... వివోఏ లా సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఐకెపి వివో ఎలా రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు చేస్తున్న ధర్నాకు బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి సంఘీభావం ప్రకటించారు ఈ సందర్భంగా..సర్పంచ్, తెలంగాణ పంచాయతీరాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెన్నపల్లి పద్మకృష్ణ మాట్లాడుతూ... వివో ఎలా గౌరవ వేతనం ఉద్యోగ భద్రత పని భారం తగ్గించాలన్నారు కనీస వేతనం 20000 పెంచాలని డిమాండ్ చేశారు సెల్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్స్ పాలసీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు ఉద్యోగ భద్రత పని భారం తగ్గించాలని కోరారు వివో ఏ లకు సీసీ పదోన్నత కల్పించాలన్నారు 20 లక్షల ఆరోగ్య భీమా కల్పించాలని తెలిపారు సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన



కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు ఈ ఈ కార్యక్రమంలో... వివో ఏలు పెద్ద ఎత్తున ధర్నాలో పాల్గొనడం జరిగింది

## ఇంటింటి సర్వే బీసీల భవిష్యత్తుకు బలమైన ముందడుగు

### బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం



హైదరాబాద్, మే 22: కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి సర్వేలో బీసీలందరూ పాల్గొని బీసీల భవిష్యత్తుకు బలమైన ముందడుగు వేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం పిలుపునిచ్చారు. ఇంటింటికి వచ్చే సర్వే బృందాలకు ప్రతి ఒక్కరూ సహకరించి జనగణనలో పాల్గొనాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు. సిబ్బంది అడిగే ప్రశ్నలకు సరైన సమాదానాలు చెప్పి కుటుంబ సభ్యుల వివరాలు ఖచ్చితంగా నమోదు చేయించాలని సూచించారు. బీసీగా గర్వపడుతూ బీసీగా పేర్లు నమోదు చేయించుకోవాలని ఆయన అన్నారు. బీసీ జనసంఖ్య తెలిస్తేనే బీసీల హక్కులు దక్కుతాయని, అందువల్ల గణాంకాలే బీసీలకు విద్య, ద్యోగ, ఉపాధి, రిజర్వేషన్, సంక్షేమానికి పునాది అవుతాయని అన్నారు. సర్వేలో పాల్గొని బీసీల హక్కులను బలపర్చాలని ఆయన పిలుపునిచ్చారు.

## గౌరవ వేతనం రూ.26,000 చేయాలి

### – వివోఏ ల పోరాటానికి బీజేపీ మద్దతు.

( హైదరాబాద్ ఎస్టేట్ మహేశ్వరం ప్రతినిధి కృష్ణ చారి మే 22:)
రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం ఎమ్మార్వో కార్యాలయం ఆవరణలో ఐకెపి వివోఏ రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాకు బీజేపీ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు,రాష్ట్ర నాయకులు బొక్క నరసింహారెడ్డి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివోఏల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు.ముఖ్యంగా వివోఏ లకు గౌరవ వేతనం పెంపు,ఉద్యోగ భద్రత కల్పించడం,పనిభారం తగ్గించడం వంటి అంశాలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.వివోఏల గౌరవప్రదమైన డిమాండ్లలో భాగంగా కనీస వేతనాన్ని రూ.26,000లకు పెంచడం, ఎస్ సి ఆర్ పి ఉద్యోగులను గుర్తించి హెచ్ఆర్ పాలసీ అమలు చేయడం,అర్హులైన వివోఏ లకు సిసి పదోన్నతులు కల్పించడం,సాధారణ మరియు ఆరోగ్య బీమా సౌకర్యాలు అందించడం,ట్యాబ్ సౌకర్యం కల్పించడం,అలాగే జీఓ 58ను సవరించడం వంటి అంశాలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు టి.లక్ష్మణ్ ముదిరాజ్, రాష్ట్ర కిషాన్ మోర్చా నాయకులు పల్లె కృష్ణ గౌడ్, మండల ప్రధాన



కార్యదర్శి రవీందర్ గౌడ్, సీనియర్ నాయకులు మాసన్న వెంకట్ రెడ్డి, పులిమామిడి గ్రామ ఉపసర్పంచ్ రాములు, యువమోర్చా నాయకులు సామల దయాకర్ రెడ్డి, ఢిల్లీ అనిల్ మరియు వివోఏ వర్కర్లు పాల్గొన్నారు.

## హ్యామ్ రోడ్లతో ఎల్బీనగర్

## ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ సమస్యలకు చెక్

### నాలుగు లేన్ల రహదారులతో మారనున్న ఎల్బీనగర్, ఇబ్రహీంపట్నం రూపురేఖలు



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 22:-
ఎల్బీనగర్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాల్లో నిర్మాణంలో ఉన్న హ్యామ్ రోడ్లు పూర్తయితే ఈ ప్రాంతాల అభివృద్ధికి కొత్త ఊపు వస్తుందని తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి తెలిపారు. పెద్ద అంబర్‌పేట్ నుంచి మునగనూరు వరకు నిర్మిస్తున్న నాలుగు లేన్ల రహదారి పనులను ఈఎన్సీ మోహన్ నాయక్‌తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ ఇబ్బందులకు ఈ రహదారులు శాశ్వత పరిష్కారంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వ హయాంలో రోడ్ల అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. స్థానిక ప్రజల రాకపోకలకు ఎదురవుతున్న ఇబ్బందులు తన దృష్టికి వచ్చాయని, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో పాటు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రాంరెడ్డితో సమన్వయం చేసుకుంటూ రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు.నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## రైతుల ధాన్యం వెంటనే కొనాలి.. తరుగు ఆపాలి

### : సచివాలయం వద్ద కవిత ధర్నా

### ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వ నిర్లక్ష్యం: టీఆర్ఎస్ ఆధ్వర్యంలో సచివాలయం ముట్టడి

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 22:-
హైదరాబాద్, రైతుల ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని, తరుగు పేరుతో కోతలు విధించడం నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) చీఫ్ కల్వకుంట్ల కవిత సచివాలయం వద్ద ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ శ్రేణులు, రైతులు, మహిళలతో కలిసి నిరసన వ్యక్తం చేసిన కవితను పోలీసులు బలవంతంగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ప్రాణాలు కోల్పోతుండటం బాధాకరమన్నారు. ప్రభుత్వం వడ్లు, జొన్నలు, పొద్దు తిరుగుడు పంటలను సక్రమంగా కొనుగోలు చేయకపోవడంతో రైతులు ఆందోళనలో ఉన్నారని తెలిపారు. సచివాలయం వద్ద వడ్లు పోసి నిరసన తెలుపుతున్నామని, అయినా ప్రభుత్వానికి బుద్ధి రావాలని ఆశిస్తున్నామని కవిత అన్నారు. రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, వరి మరియు



జొన్నలను ఆలస్యం చేయకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు చేయకపోగా తరుగు పేరుతో రైతులకు నష్టం కలిగిస్తున్నారని ఆమె ఆరోపించారు. రెండున్నరేళ్లుగా ముఖ్యమంత్రి వ్యవసాయ శాఖపై సమీక్ష నిర్వహించలేదని విమర్శించారు. జిల్లాల్లో కలెక్టర్లు రైతులకు అన్యాయం చేస్తున్నారని, గ్రేడ్-ఏ వరిని గ్రేడ్‌లెస్‌గా నమోదు చేస్తున్నారని ఆరోపించారు. సన్నబియ్యానికి ఇవ్వాల్సిన బోనస్‌ను ఎగ్గొట్టేందుకే ప్రభుత్వం డ్రామాలు చేస్తోందని కవిత విమర్శించారు. యూరియా సరఫరాలో కూడా




రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం తీసుకొచ్చిన యాప్ రైతులకు అర్థం కావడం లేదని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

## 19 ప్లాట్లు, 2 ఎకరాల్లో ఫామ్ హౌస్...

## మేడ్చల్ డిప్యూటీ కలెక్టర్ వంశీమోహన్ అరెస్టు



మేడ్చల్ మల్కాజ్‌గిరి డిప్యూటీ కలెక్టర్ వంశీమోహన్‌ను ఏసీబీ అరెస్టు చేసింది. ఈరోజు ఉదయం నుంచి ఆయన కార్యాలయం సహా మరో 11 ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. బంధువులు, స్నేహితుల ఇళ్లలో సోదాలు జరిగాయి. ఈ సోదాల్లో వంశీమోహన్‌కు సంబంధించిన భారీగా ఆస్తులను గుర్తించారు. వనస్థలిపురం, మణికొండ, మజీద్‌కొండ ప్రాంతాల్లో రూ.4.46 కోట్ల విలువైన 19 ఓపెన్ ప్లాట్లు, రూ.1.2 కోట్ల విలువైన 3 ఇళ్లను గుర్తించారు.ఇబ్రహీంపట్నం పరిధిలోని నారపల్లి వద్ద 2 ఎకరాల్లో ఫామ్ హౌస్ ఉన్నట్లు గుర్తించారు. శేరిలింగంపల్లి, ఇతర ప్రాంతాల్లో వంశీమోహన్ ఆర్డీవోగా పనిచేశారు. ఆర్డీవోగా పని చేసిన సమయంలో పెద్ద ఎత్తున ప్రభుత్వ భూములను సొంతం చేసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి.అబ్దుల్లాపూర్‌మెట్, పిగ్లీపురంలో ఎనిమిది ఎకరాలు ఆక్రమించినట్లు కూడా ఆరోపణలు ఉన్నాయి. భూములను తొలుత తన మామ పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించి ఆ తర్వాత రియల్టర్లకు ధారాదత్తం చేసినట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో ఒక రియల్టర్ నుంచి పది ప్లాట్లను గిఫ్ట్ డీడ్ చేయించుకున్నట్లు అధికారులు గుర్తించారు. దీంతో ఏసీబీ అధికారులు ఆయనను అరెస్టు చేశారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
23 శనివారం మే 2026

# ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభివృద్ధికి వేగం పెంచుతున్న ప్రభుత్వం

### ప్రతి కాలనీలో మౌలిక సదుపాయాలే ప్రధాన లక్ష్యం

### రూ.2.96 కోట్ల పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

### పెద్దఅంబర్పేట్ డివిజన్‌లో డ్రైనేజీ, సీసీ రోడ్ల అభివృద్ధి పనులు ప్రారంభం




హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 22:-
ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. గురువారం రోజున, పెద్దఅంబర్పేట్ డివిజన్ పరిధిలో రూ. 2.96 కోట్ల వ్యయంతో చేపడుతున్న డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన పలు సమస్యలను స్వయంగా తెలుసుకున్న ఎమ్మెల్యే, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గత రెండేళ్లలో ప్రభుత్వం సహకారంతో భారీ స్థాయిలో నిధులు సమీకరించి నియోజకవర్గ అభివృద్ధికి వినియోగిస్తున్నామని తెలిపారు.ప్రజల అవసరాలకే ప్రాధాన్యం ఇస్తూ రాజకీయ భేదాభిప్రాయాలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని అన్నారు. ప్రజాప్రతినిధులందరూ సమన్వయంతో పనిచేసి ప్రాంత ప్రగతికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. అభివృద్ధిని అడ్డుకునే విమర్శలను ప్రజలు పట్టించుకోవద్దని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత

### క్యాతన్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ గోడిసెల సంధ్యారాణి





హైదరాబాద్ ఎస్టేట్ 22మే మంచిర్యాల
ప్రజా పాలన ప్రగతి ప్రాధాన్యంతో జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశంలో క్యాతన్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ గోడిసెల సంధ్యారాణి పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల అమలు, గ్రామాలు మరియు పట్టణాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల సమస్యల పరిష్కారంపై విస్తృతంగా చర్చించారు. సమావేశంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, మహాలక్ష్మి పథకం, గృహ జ్యోతి, చేయూత, మహిళా సంక్షేమ పథకాలు, రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు, స్వయం ఉపాధి పథకాలు, పెళ్లి కానుక, పింఛన్లు, ఉచిత బియ్యం, విద్యా సహాయం తదితర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ఫలాలు చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ డాక్టర్ గోడిసెల సంధ్యారాణి మాట్లాడుతూ ప్రజల సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించేందుకు మున్సిపాలిటీ ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, పట్టణ అభివృద్ధికి మరింత ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధిలో ప్రజాప్రతినిధుల పాత్ర ఎంతో ముఖ్యమని, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేయాలని సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దీపక్ కుమార్, అదనపు కలెక్టర్ చంద్రయ్య, డిప్యూటీ మేయర్, బెల్లంపల్లి చైర్‌పర్సన్, చెన్నూర్ చైర్‌పర్సన్, క్యాతన్‌పల్లి వైస్ చైర్‌పర్సన్ మిట్టపల్లి సరిత, కౌన్సిలర్లు మద్దెల శంకర్, జంజూపల్లి శశికుమార్, వేనంక శ్రీనివాస్, కృపానందం, బబ్బర స్వర్ణలత, గుర్రం శ్రీనివాస్, రంగా లక్ష్మి, పల్లా శ్రీదేవి, ధమాంక శిరీష, మంతెన మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బండి భగీరథ్ పోక్సో కేసు..

# కస్టడీ పిటిషన్ విచారణ వాయిదా



మైనర్ బాలికపై లైంగిక వేధింపుల కేసులో రిమాండ్‌లో ఉన్న బండి భగీరథ్ కస్టడీ పిటిషన్‌పై మల్కాజ్‌గిరి పోక్సో ప్రత్యేక కోర్టులో విచారణ వాయిదా పడింది. కేసు దర్యాప్తులో మరిన్ని వివరాలు సేకరించేందుకు భగీరథ్‌ను తమ కస్టడీకి ఇవ్వాలని పోలీసులు దాఖలు చేసిన పిటిషన్‌పై తదుపరి విచారణను న్యాయస్థానం ఈ నెల 26వ తేదీకి వాయిదా వేసింది.

ఒక మైనర్ బాలికను లైంగికంగా వేధించడంతో పాటు, ఆమె ఫొటోలను సోషల్ మీడియాలో పెడతానని బెదిరించినట్లు భగీరథ్‌పై ఫిర్యాదు అందింది. బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి ఆయన్ను అరెస్ట్ చేశారు. ఈనెల 26న కోర్టు పోలీసుల కస్టడీకి అనుమతి ఇస్తుందా లేదా అనేది తేలనుంది.

# పట్టణ అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత

### క్యాతన్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ గోడిసెల సంధ్యారాణి





హైదరాబాద్ ఎస్టేట్ 22మే మంచిర్యాల
ప్రజా పాలన ప్రగతి ప్రాధాన్యంతో జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశంలో క్యాతన్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ గోడిసెల సంధ్యారాణి పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల అమలు, గ్రామాలు మరియు పట్టణాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల సమస్యల పరిష్కారంపై విస్తృతంగా చర్చించారు. సమావేశంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, మహాలక్ష్మి పథకం, గృహ జ్యోతి, చేయూత, మహిళా సంక్షేమ పథకాలు, రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు, స్వయం ఉపాధి పథకాలు, పెళ్లి కానుక, పింఛన్లు, ఉచిత బియ్యం, విద్యా సహాయం తదితర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ఫలాలు చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ డాక్టర్ గోడిసెల సంధ్యారాణి మాట్లాడుతూ ప్రజల సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించేందుకు మున్సిపాలిటీ ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, పట్టణ అభివృద్ధికి మరింత ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధిలో ప్రజాప్రతినిధుల పాత్ర ఎంతో ముఖ్యమని, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేయాలని సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దీపక్ కుమార్, అదనపు కలెక్టర్ చంద్రయ్య, డిప్యూటీ మేయర్, బెల్లంపల్లి చైర్‌పర్సన్, చెన్నూర్ చైర్‌పర్సన్, క్యాతన్‌పల్లి వైస్ చైర్‌పర్సన్ మిట్టపల్లి సరిత, కౌన్సిలర్లు మద్దెల శంకర్, జంజూపల్లి శశికుమార్, వేనంక శ్రీనివాస్, కృపానందం, బబ్బర స్వర్ణలత, గుర్రం శ్రీనివాస్, రంగా లక్ష్మి, పల్లా శ్రీదేవి, ధమాంక శిరీష, మంతెన మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కనీస వేతనాల పెంపుపై అవుట్ సోర్సింగ్ కార్మికుల హర్షం

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి వివేక్ వెంకటస్వామి చిత్రపటాలకు పాలాభిషేకం





హైదరాబాద్ ఎస్టేట్ 22మే మంచిర్యాల

తెలంగాణ రాష్ట్రంలో 1.11 కోట్ల మంది కార్మికులకు ప్రయోజనం చేకూరే విధంగా కనీస వేతనాలను భారీగా పెంచినందుకు గాను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన మరియు గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మునిసిపాలిటీ అవుట్ సోర్సింగ్ కార్మికులతో కలిసి పాలాభిషేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రామకృష్ణాపూర్ సూపర్ బజార్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అవుట్ సోర్సింగ్ కార్మికులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్మికులకు న్యాయం చేస్తూ దాదాపు 12 సంవత్సరాల తర్వాత కనీస వేతనాలను సవరించి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి , పట్టణ అధ్యక్షులు వొడ్నాల శ్రీనివాస్ లు మాట్లాడుతూ, గత పది సంవత్సరాలుగా కనీస వేతనాలు పెరగకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు, ఇంటి అద్దెలు, పిల్లల చదువు ఖర్చులు, వైద్య ఖర్చులు రోజురోజుకు పెరిగినా కార్మికుల వేతనాలు మాత్రం పెరగకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. ముఖ్యంగా అవుట్ సోర్సింగ్, అసంఘటిత రంగ కార్మికులు తక్కువ వేతనాలతో జీవనం సాగించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల సమస్యలను గుర్తించి, ఎన్నికల హామీ మేరకు కనీస వేతనాల పెంపుపై చర్యలు చేపట్టిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి కార్మికుల సంక్షేమాన్ని ప్రాధాన్యతగా తీసుకుని చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని కొనియాడారు. కార్మికులకు సరైన వేతనాలు అందించడం ద్వారా వారి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడంతో పాటు జీవన ప్రమాణాలు కూడా మెరుగుపడతాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ కార్మిక పక్షపాత ప్రభుత్వంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్యాతనపల్లి మునిసిపల్ మాజీ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ జంగం కళ, సాగర్ రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, పట్టణ ఉపాధ్యక్షులు ఆకుల రాజయ్య, కాసర్ల ప్రకాష్, మంద సృజన, ప్రధాన కార్యదర్శులు బత్తుల వేణు, మేకల సురేందర్, ఏల్పుల సత్యనారాయణ, అధికార ప్రతినిధి మాదాసు రాజ్ కుమార్, కార్యదర్శులు కూనారపు శివ కుమార్, పైడాకుల శ్రీనివాస్, సీనియర్ నాయకులు నీలం శ్రీనివాస్ గౌడ్, పోగుల లచ్చులు, నర్సయ్య, మహిళా నాయకులు రాజేశ్వరి, దీప, పుష్ప, ప్రజా ప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యూచర్ సిటీతో ప్రపంచ పెట్టుబడులకు తెలంగాణ హబ్

### ప్రజా పాలనతో అభివృద్ధిసంక్షేమం వేగం పెరిగింది : పట్నం మహేందర్ రెడ్డి





హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 22:-
రంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రజాపాలనప్రగతి ప్రణాళిక 99 రోజుల జిల్లా స్థాయి సమావేశంలో ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్ తెలంగాణకు అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించే కేంద్రంగా మారుతుందని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని సమాంతరంగా ముందుకు తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రజాపాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమం ఉపయోగపడుతోందన్నారు. రెండేళ్ల వ్యవధిలో రంగారెడ్డి జిల్లాలో పలు రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించామని తెలిపారు. రైతు భరోసా కింద వేలాది మంది రైతులకు వందల కోట్ల ఆర్థిక సాయం అందించామని, రైతు బీమా ద్వారా రైతు కుటుంబాలకు భరోసా కల్పించామని చెప్పారు.

ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద పెద్ద ఎత్తున ఇళ్ల మంజూరు జరిగిందని, కొత్త రేషన్ కార్డుల పంపిణీ ద్వారా లక్షలాది మందికి లబ్ధి చేకూరిందని వెల్లడించారు. ఆసరా పింఛన్లు, ఇందిరమ్మ చీరల పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు ప్రజలకు నేరుగా ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. మహిళల ఉచిత ప్రయాణ పథకం ద్వారా ప్రభుత్వం భారీగా ఆర్థిక భారం భరిస్తున్నప్పటికీ మహిళల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని కొనసాగిస్తున్నామని తెలిపారు.

ఫ్యూచర్ సిటీపై వస్తున్న విమర్శలు అనవసరమని, భవిష్యత్తులో ఇది దేశవ్యాప్తంగా పెట్టుబడిదారుల దృష్టిని ఆకర్షించే ప్రాజెక్ట్‌గా నిలుస్తుందని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు సాగుతోందన్నారు. జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ప్రజాపాలనప్రగతి ప్రణాళికలో చేపట్టిన కార్యక్రమాలు, సాధించిన పురోగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సమీక్ష సమావేశాలు నిర్వహించి సంక్షేమ పథకాల అమలును వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. రెండు పడక గదుల ఇళ్ల కేటాయింపును పారదర్శకంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. గృహజ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యుత్, ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళా సంఘాలకు రుణాలు, రైతులకు మద్దతు ధరలు, సన్న వడ్లకు అదనపు బోనస్ అందిస్తున్నట్లు వెల్లడించారు. రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ నిరంతరం కొనసాగుతోందని, అర్హులైన వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.


సమావేశంలో ఇందిరా మహిళా శక్తి సంఘాలకు రుణాల చెక్కులు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ సహాయాలు, ట్రాన్స్ జెండర్లకు ఆర్థిక సహాయ చెక్కులు పంపిణీ చేశారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తో పాటు వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
తెలుగు దిన పత్రిక
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
hyderabadestate.co.in
23 శనివారం మే 2026

# మా వార్డుపై వార్త ఎట్లా రాస్తావు?

## నాయకుల సమక్షంలోనే విలేఖరిపై కౌన్సిలర్ భర్త తీవ్ర ఆగ్రహం






హైదరాబాద్ ఎస్టేట్ 21మే మంచిర్యాల

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రాతినిధ్యం వహిస్తున్న చెన్నూరు నియోజకవర్గంలో అధికార పార్టీ నాయకుల అరాచకం కలకలం రేపుతోంది. ప్రజా సమస్యలను పత్రికల ద్వారా ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్లే విలేకరులపై కాంగ్రెస్ నాయకులు కక్షసాధింపు చర్యలకు దిగడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అమరవాది గ్రామంలో నెలకొన్న సీసీ రోడ్డు ఇరువైపులా గుంతల సమస్యపై వార్త ప్రచురించినందుకు గాను.. రామకృష్ణాపూర్ ప్రెస్ క్లబ్ విలేఖరిపై స్థానిక కాంగ్రెస్ ఐదవ వార్డు కౌన్సిలర్ భర్త దాముక రమేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ బెదిరింపులకు దిగారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ 5వ వార్డు పరిధిలోని అమరవాది గ్రామంలో రెండు నెలల క్రితం సీసీ (సిమెంట్) రోడ్డు నిర్మించారు. అయితే, కాంట్రాక్టర్ గానీ, సంబంధిత మున్సిపల్ అధికారులు గానీ రోడ్డుకు ఇరువైపులా మట్టి పోయకుండా నిర్లక్ష్యంగా వదిలేశారు. దీంతో రోడ్డు చాలా ఎత్తుగా మారి, ఎదురెదురుగా వచ్చే వాహనాలకు దారి ఇచ్చే క్రమంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ సమస్యపై గ్రామస్తులు పలుమార్లు కౌన్సిలర్ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోకపోవడంతో, కొందరు స్థానికులు తమ ఇళ్ల ముందు సొంత డబ్బులు వెచ్చించి కంకర పోయించుకున్నారు. ప్రజల ఆవేదనను గమనించిన విలేకరి ఈ ఇబ్బందులపై పత్రికలో కథనాన్ని ప్రచురించారు.

**నాయకుల సమక్షంలోనే దూషణలు**

ఈ వార్తా కథనంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన కౌన్సిలర్ భర్త దాముక రమేష్.. స్థానిక రాజీవ్ చౌక్ వద్ద గల రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకల సందర్భంగా అక్కడికి వచ్చిన విలేకరులపై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. క్యాతనపల్లి మునిసిపాలిటీ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఒడ్నాల శ్రీనివాస్ పలువురు కాంగ్రెస్ నాయకుల సమక్షంలోనే విలేకరిని అడ్డుకుని.. "మా వార్డుపై వార్త ఎట్లా రాస్తావు?" అంటూ తీవ్ర పదజాలంతో దూషించి, బెదిరింపులకు దిగారు. ఇక్కడ వార్డు కౌన్సిలర్ దాముక శిరీష కాగా, ఆమె భర్త రమేష్ తానే కౌన్సిలర్ అన్నట్లుగా పెత్తనం చెలాయిస్తూ, ప్రజాస్వామ్య బద్ధంగా ప్రశ్నించే గొంతులను నొక్కే ప్రయత్నం చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

**క్షేత్రస్థాయిలో వాస్తవాలు పరిశీలించిన విలేకరులు :**

విలేకరిపై దుర్భాషలాడిన విషయం తెలుసుకున్న స్థానిక విలేకరుల బృందం గురువారం అమరవాది గ్రామాన్ని సందర్శించి క్షేత్రస్థాయి నిజా నిజాలను పరిశీలించింది. ఈ సందర్భంగా గ్రామస్తులను వివరణ కోరగా.. పత్రికలో వచ్చిన వార్త అక్షర సత్యమని వారు స్పష్టం చేశారు. రోడ్డు వేసి రెండు నెలలవుతున్నా చుట్టుపక్కల మట్టి వేయకపోవడం వల్ల రాత్రి వేళల్లో రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లే విలేకరులను అధికార పార్టీ అండతో బెదిరించడం సరికాదని నాయకుల తీరుపై గ్రామస్తులు మండిపడ్డారు.

**అధికారులు, మంత్రి స్పందించాలి:**

త్వరలోనే విద్యాసంస్థలు ప్రారంభం కానుండటంతో స్కూల్ బస్సులు, ఆటోల రాకపోకలు పెరిగి ప్రమాదాల తీవ్రత మరింత ఎక్కువయ్యే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. దీనికితోడు వర్షాకాలం కూడా ముంచుకొస్తుండటంతో రోడ్డు ఇరువైపులా ఉన్న గుంతలు ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉందన్నారు. కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో ఇలాంటి ఘటనలు జరగడం సరికాదని, ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, పాలకవర్గం స్పందించి, తక్షణమే సీసీ రోడ్డు ఇరువైపులా మట్టి నింపి ప్రమాదాలను నివారించాలని అమరవాది గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.


# కనీస వేతనాల పెంపులో లోపాలు సవరించాలి : సీఐటీయూ డిమాండ్



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 22:-
రంగారెడ్డి జిల్లా సీఐటీయూ కమిటీ సమావేశం జీహెచ్ఎంసీ ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని రాగన్నగూడలో జిల్లా అధ్యక్షుడు జాజాల రుద్రకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎం. చంద్రమోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ప్రకటించిన కనీస వేతనాల పెంపుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. దాదాపు 14 ఏళ్ల తర్వాత రాష్ట్రంలో కనీస వేతనాలను సవరించడం స్వాగతించదగ్గ నిర్ణయమే అయినప్పటికీ, పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు నిర్ణయించలేదని విమర్శించారు. కార్మిక సంఘాలు చేసిన సూచనలు, డిమాండ్లను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదన్నారు. శాస్త్రీయ విధానంలో వేతనాలు నిర్ణయిస్తామని ప్రభుత్వం చెప్పినా, అమలులో మాత్రం ఆ స్పష్టత కనిపించడం లేదని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని మూడు జోన్లుగా విభజించి, మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామీణ ప్రాంతాల వారీగా వేర్వేరు వేతనాలు నిర్ణయించడం సరైన విధానం కాదన్నారు. అలాగే కార్మికులను నాలుగు కేటగిరీలుగా విభజించి అన్ని రంగాలకు ఒకే విధంగా వేతనాలు అమలు చేయడం వల్ల వివిధ రంగాల పనుల స్వభావానికి అనుగుణమైన వేతన విధానం దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. అన్‌స్కిల్డ్, సెమీ స్కిల్డ్, స్కిల్డ్, హై స్కిల్డ్ వర్గాలకు వరుసగా రూ.16 వేల నుంచి రూ.20 వేల వరకు వేతనాలు ప్రకటించినప్పటికీ, కరువు భత్యం కలిపి ప్రస్తుతం పొందుతున్న వేతనాలతో పోలిస్తే పెద్దగా పెరుగుదల లేదని చంద్రమోహన్ తెలిపారు. ముఖ్యంగా కరువు భత్యంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోవడం కార్మికుల్లో ఆందోళనకు దారితీసిందన్నారు.
కనీస వేతనాల సలహా మండలి సిఫార్సులను పక్కనపెట్టి మంత్రివర్గ ఉపసంఘం పేరిట నిర్ణయాలు తీసుకున్నారని ఆరోపించారు. పెరుగుతున్న ధరలను దృష్టిలో ఉంచుకుని కనీస వేతనాలను రూ.26 వేల వరకు పెంచాలని సీఐటీయూ సహా పలు కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయని తెలిపారు.
ఈ సమావేశంలో జిల్లా కోశాధికారి ఈ. కవిత, ఉపాధ్యక్షుడు డి. కిషన్, నాయకులు ఎస్. రామ్మోహన్, వై. స్వప్న వీరయ్య, ఆలేటి ఎల్లయ్య, పెంటయ్య, దేవేందర్, ఎల్లేష్, ఏర్పుల నరసింహ, టి. నరసింహ, ఎం. సత్యనారాయణ, పి. జగన్, స్వామి, రాములు, కవిత, స్వప్న నరహరి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం.. రైతులకు తీవ్ర ఇబ్బందులు

## తక్షణమే సమస్యలు పరిష్కరించాలి: కప్పాటి పాండురంగారెడ్డి



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 22:-
రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమమే లక్ష్యమని ప్రకటిస్తున్నప్పటికీ, గ్రామీణ ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిస్థితి మాత్రం రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందని టీఆర్ఎస్ నాయకుడు, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి విమర్శించారు. జిల్లాలోని అనేక మండలాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు రైతులు పెద్దఎత్తున ధాన్యం తీసుకువచ్చినా, అందులో సగానికి కూడా సరైన కొనుగోలు జరగడం లేదని ఆరోపించారు. ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలను సాకుగా చూపుతూ, పూర్తిగా ఆరబెట్టిన ధాన్యానికీ 'తేమ అధికంగా ఉంది' అంటూ క్వింటాకు 5 నుంచి 8 కిలోల వరకు తరుగు విధిస్తూ రైతులను నష్టపరుస్తున్నారని మండిపడ్డారు.
కొనుగోలు కేంద్రాల వద్ద మౌలిక వసతుల కొరత తీవ్రంగా ఉందని తెలిపారు. రైతులు, కూలీలు ఎండలో గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని, త్రాగునీరు, నీడ వంటి కనీస సదుపాయాలు కూడా లేవని పేర్కొన్నారు. అకాల వర్షాలు పడే పరిస్థితుల్లో ధాన్యం రక్షణ కోసం అవసరమైన టార్పాలిన్లు అందుబాటులో లేక రైతులు ఆందోళన చెందుతున్నారని చెప్పారు. ధాన్యం విక్రయించిన తర్వాత కూడా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కావడంలో తీవ్ర ఆలస్యం జరుగుతోందని, తద్వారా తదుపరి పంట సాగు కోసం రైతులు అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయించే పరిస్థితి నెలకొనడం దురదృష్టకరమన్నారు. సన్న రకం వరి సాగు చేసిన రైతులకు ప్రభుత్వం ప్రకటించిన క్వింటాకు రూ.500 అదనపు బోనస్‌ను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కొనుగోలు కేంద్రాలకు అవసరమైన గన్నీ బ్యాగులు తక్షణమే సరఫరా చేయాలని కోరారు. తేమ శాతం పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న మిల్లర్లు, సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోలు ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే ఉద్యమాలను మరింత ఉద్ధృతం చేస్తామని స్పష్టం చేశారు.

# ఫార్మాసిటీ రద్దుతో ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి కొత్త దిశ

### ప్రజాపాలన ప్రగతి ప్రణాళికతో సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష

### ప్రజలకు ప్రభుత్వ పథకాలు పూర్తిగా అందేలా అధికారులు పనిచేయాలి: మల్ రెడ్డి రంగారెడ్డి






హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 22:-
రంగారెడ్డి జిల్లా అభివృద్ధికి ఆటంకంగా మారే విధంగా గత ప్రభుత్వం ప్రతిపాదించిన ఫార్మాసిటీ ప్రాజెక్టును నిలిపివేసి, అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చెందే ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి సమావేశం శుక్రవారం కొంగరకలాన్‌లోని జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించారు. సమావేశానికి శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు ప్రకాశ్ గౌడ్, అరికెపూడి గాంధీ, యాదయ్య, ఈర్లపల్లి శంకర్, కసిరెడ్డి నారాయణరెడ్డి, కార్పొరేషన్ ఛైర్మన్లు మల్ రెడ్డి రాంరెడ్డి, చల్లా నరసింహారెడ్డి తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ప్రభుత్వం రూపొందించిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు పరిస్థితులపై విస్తృతంగా చర్చించారు. రైతు భరోసా, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్లు, మహాలక్ష్మి, గృహజ్యోతి, పెన్షన్ పథకాలు వంటి సంక్షేమ కార్యక్రమాల అమలు పురోగతిని అధికారులు వివరించారు. వరి పంట బోనస్ ద్వారా 1,464 మంది రైతులకు లబ్ధి చేకూరిందని, అలాగే లక్షా 5 వేల 978 కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేసినట్లు తెలిపారు.గత పాలనలో రాష్ట్రంపై భారీ అప్పుల భారం మిగిల్చినా, ప్రస్తుత ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ పలు పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని మల్ రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా అధికారులు కట్టుదిట్టంగా పనిచేయాలని సూచించారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
తెలుగు దిన పత్రిక
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
hyderabadestate.co.in
23 శనివారం మే 2026

# ప్రాంగణ నియమాకాలు ద్వారా 15 మంది విద్యార్థులు ఎంపిక






ఎంతోమందిని విద్యార్థులను ఉన్నతమైన స్థానాలలో నిలబెట్టిన చరిత్ర కలిగిన అనకాపల్లి వర్తక సంఘం ఆధ్వర్యంలో నడుస్తున్న స్థానిక ఏ.యం. ఏ. ఎల్. కళాశాల లో జరిగిన ప్రాంగణ ఎంపికలో, "డైరీయింగ్ అనిమల్ హస్బండరీ" మరియు "అగ్రికల్చర్" శాఖల నుండి 15 మంది విద్యార్థులు చిరంజీవి, దుర్గాప్రసాద్, తనూజ్, మహేంద్ర, శ్యామ్, ఆనందకుమార్, ఉదయ్ కిరణ్, లోవబాబు, రాజు, రాజీవ్, దుర్గాప్రసాద్, భానుప్రసాద్, వరలక్ష్మి, భారతి, మానస ఎంపిక అయ్యారు. తమిళనాడు రాష్ట్రంలోని "హోసూర్" హెడ్ క్వార్టర్ నుండి అనగా డాక్టర్ బి.వి. రావు స్థాపించిన వెంకటేశ్వర హేచరీస్ నుండి కె. ముకుంద, హెచ్ ఆర్ మేనేజర్ మరియు డాక్టర్ విజయ్ ల ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష పెట్టి, ఆ తరువాత మౌఖిక పరీక్ష ద్వారా ఎంపిక చేయడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. జయ బాబు తెలిపారు. ఈ సందర్భంగా వర్తక సంఘ ప్రెసిడెంట్ తమ్మన రఘుబాబు, గౌరవ కార్యదర్శి కొణతాల లక్ష్మీ నారాయణరావు పెదబాబు, అదనపు వైస్ ప్రెసిడెంట్ దాడి శ్రీనివాసరావు, కళాశాల గవర్నింగ్ బాడీ ప్రెసిడెంట్ శ్రీధరాల కృష్ణ పేరాజు, కరస్పాండెంట్ పెంటకోట వెంకట రామారావు, సూపరింటెండెంట్ పి. అనురాధ వివిధ శాఖాధిపతులు విద్యార్థులను మరియు స్టాఫ్ డాక్టర్ రూప సుధా, డాక్టర్ శ్వేత, జి.మానస లను అభినందించారు.

## శ్రీ అభయ ఆంజనేయ స్వామిని దర్శించుకున్న.....

### వైయస్సార్సీపి జిల్లా వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ దండ సిద్ధార్థ



స్థానిక గవరపాలెం 80 వ వార్డ్ పరధిలో విజ్ఞాన సమితి కమిటీ వారు ఏర్పాటు చేసిన శ్రీ ఆంజనేయ స్వామి వారి 9 వ వార్షికోత్సవం పురస్కరించుకొని సంజీవిని హాస్పిటల్ చైర్మన్ , వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ సిద్ధార్థ ఆహ్వానించారు. స్వామి దగ్గర ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలను అందజేశారు. కమిటీ వారు డాక్టర్ సిద్ధార్థ ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ టౌన్ మహిళా అధ్యక్షురాలు కె.హిమవతి, 80వార్డ్ వైస్సార్సీపీ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ జిగటగణేష్, వార్డ్ యూత్ సెక్రెట్రీ డాన్సర్ సాయి తదుపరులు పాల్గున్నారు.

## శ్రీ అభి ఆంజనేయ స్వామిని దర్శించుకున్న....

### రాష్ట్ర గవర్నర్ కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర



స్థానిక గవరపాలెం విజ్ఞాన సమితి వద్ద శ్రీ అభయ ఆంజనేయస్వామి 9 వ వార్షికోత్సవం పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళా సురేంద్ర పాల్గొని స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మల్ల సురేంద్ర మాట్లాడుతూ శ్రీ అభయ ఆంజనేయస్వామి వారి ఆశీస్సులు ప్రజలు అందరకి ఉండాలని తెలుపుతూ ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాలు నిర్వహిస్తూన్నా కమిటీ సభ్యులును అభినందించారు,
అనంతరం భక్తులకు భారీ అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్ల ఉషాసాగర్,బుద్ధ మోహన్,చందు,దామోదర్,దాడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## విల్లూరి ధోరణిని అభినందించిన ....

### హోమ్ మినిస్టర్ అనిత



మొన్న జరిగిన పదో తరగతి పబ్లిక్ పరీక్షలలో స్థానిక గవరపాలెం జీవీఎంసీ బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన విల్లూరి తోరని కి అనకాపల్లి మండలంలో ప్రథమ స్థానం, జిల్లా నందు ఐదవ స్థానం సాధించినందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోం శాఖ మంత్రివర్యులు వంగలపూడి అనిత చేతుల మీదుగా తోరని ని సాలువ సత్కరించి జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి డి ఈ ఓ గడ్డి అప్పారావు నాయుడు , అధికారులు పాల్గొన్నారు.

# శ్రీరాముడి పోస్టర్లపై మత ప్రచార పోస్టర్లు..

### హిందువుల మనోభావాలను రెచ్చగొట్టే కుట్రపై ఆగ్రహం

### కమ్మగూడలో మత విద్వేషాలకు తెరతీసే ప్రయత్నం

### దేవుడి చిత్రాలనే లక్ష్యంగా చేసుకున్నారని ఆవేదన

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 22:-
హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మత సామరస్యాన్ని దెబ్బతీసే ఘటన చోటుచేసుకుందని స్థానిక హిందూ బంధువులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన అలిమినేట్స్ జయభారత్, ఏ. జంగారెడ్డి తరపున పోలీసులకు ఫిర్యాదు సమర్పించారు. ఫిర్యాదు ప్రకారం.. తోర్రూర్ డివిజన్‌లోని కమ్మగూడ గ్రామంలో గత కొన్ని రోజులుగా "సమ్మర్ క్యాంప్" పేరుతో చిన్నారులపై మత ప్రచారం జరుగుతోందని స్థానికులు ఆరోపించారు. 6 నుండి 14 సంవత్సరాల బాలబాలికలను లక్ష్యంగా చేసుకుని బలవంతపు మత బోధనలు నిర్వహిస్తున్నారని తెలిసి, గ్రామంలోని హిందూ బంధువులు శాంతియుతంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. అనంతరం అధికారుల జోక్యంతో ఆ కార్యక్రమాన్ని నిలిపివేయించినట్లు తెలిపారు. ఈ పరిణామాల తర్వాత కక్ష పెంచుకున్న కొంతమంది మత ప్రచారకులు, గ్రామంలో మత విద్వేషాలు రగిలించేలా ప్రవర్తిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. కోహెడ గ్రామంలో ఏర్పాటు చేసిన




శ్రీరామచంద్రుడి పోస్టర్లపైనే కావాలనే క్రైస్తవ మత ప్రచార పోస్టర్లు అతికించడం హిందూ సమాజాన్ని అవమానించడమేనని మండిపడ్డారు. చుట్టుపక్కల ఖాళీ గోడలు, స్థలాలు ఉన్నప్పటికీ ప్రత్యేకంగా శ్రీరాముడి చిత్రాలనే లక్ష్యంగా చేసుకోవడం వెనుక దురుద్దేశం స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు.
ఈ చర్యల వల్ల గ్రామంలో ప్రశాంత వాతావరణం దెబ్బతింటోందని, ప్రజల మధ్య అనవసర ఉద్రిక్తతలు సృష్టించే ప్రమాదం ఉందని తెలిపారు. హిందువుల ఆరాధ్య దైవాల పట్ల అవమానకరంగా వ్యవహరించిన



వారిపై వెంటనే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనికి సంబంధించిన ఫోటో ఆధారాలను కూడా పోలీసులకు అందజేసినట్లు తెలిపారు. స్థానిక పాస్టర్లు మరియు కొంతమంది క్రైస్తవ వ్యక్తుల ప్రేరణతోనే ఈ ఘటన జరిగిందని అనుమానం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని హిందూ బంధువులు కోరారు.

# హైదరాబాద్‌లో వాటర్ ట్యాంకర్లకు అధిక డిమాండ్..

## నిల్వ కోసం ముందస్తు బుకింగ్!

హైదరాబాద్ నగరంలో ప్రజలు అధిక ఉష్ణోగ్రతల కారణంగా ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. అధిక ఉష్ణోగ్రతకు తోడు ఉక్కపోతతో అల్లాడిపోతున్నారు. భానుడి భగభగ కారణంగా నగరంలో తాగునీటి వినియోగం రోజురోజుకు పెరుగుతోంది. దీంతో జలమండలి నీళ్ల ట్యాంకులకు కూడా డిమాండ్ భారీగా పెరిగింది. చాలా ప్రాంతాల్లో వాటర్ ట్యాంకులను ముందస్తుగా బుక్ చేసుకుంటున్నారు.

నగరంలో మే నెల మొదటి 20 రోజుల్లో సుమారు 2.60 లక్షల ట్యాంకర్ల నీటిని సరఫరా చేసినట్లు జలమండలి తెలిపింది. ప్రస్తుతం వారం రోజులుగా రోజుకు సగటున 12 వేలకు పైగా ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. సాధారణంగా ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెలలో ఎక్కువ ట్యాంకర్లకు డిమాండ్ ఉండేది. మే నెలలో కాస్త తగ్గేది. కానీ ఈసారి ఇందుకు భిన్నంగా మే నెలలో ఎక్కువ ట్యాంకుల కోసం బుక్ చేసుకున్నారు.

గత సంవత్సరం మే నెలలో మొదటి 20 రోజుల్లో 1.69 లక్షల నీటి ట్యాంకర్లకు డిమాండ్ ఉండగా, ఈసారి 2.60 లక్షల ట్యాంకర్లతో నీటి సరఫరా జరిగింది. వర్షాలు పడి, వాతావరణం కాస్త చల్లబడేవరకు నీటి ట్యాంకర్ల బుకింగ్ ఇదేవిధంగా ఉండవచ్చని భావిస్తున్నారు. గత మూడేళ్లను పరిశీలిస్తే 2024 మే 20వ తేదీ నాటికి 1,18,191 ట్యాంకర్లు, 2025 అదే కాలంలో 1,69,347 ట్యాంకర్లు నీటిని సరఫరా జరిగింది.




పెట్రోల్, డీజిల్ కొరత ఆందోళనలు తలెత్తినప్పుడు వాహనదారులు బంకుల వద్ద క్యూకట్టి ముందస్తుగా భద్రపరుచుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఇటీవల గ్యాస్ సిలిండర్ కొరత భయాలతోనూ ప్రజలు గ్యాస్ కోసం వేగంగా బుకింగ్ చేసి, ఇంట్లో భద్రపరుచుకున్నారు. అదనపు గ్యాస్ సిలిండర్ కోసం బుక్ చేయడంతో అవసరమైన వారికి దొరకకుండా పోయింది. ఇప్పుడు ఇదే కోవలో హైదరాబాద్‌లో నీటిని కూడా ముందస్తుగా బుకింగ్ చేసి భద్రపరుచుకుంటున్నారు. కొంతమంది అవసరం లేకపోయినా ట్యాంకర్లను బుక్ చేసుకుని నీటిని నిల్వ చేసుకుంటున్నారు. గత రెండేళ్లతో పోలిస్తే ఈ ఏడాది నీటి కొరత, ట్యాంకర్ల బుకింగ్‌లో అత్యధికస్థాయికి చేరుకున్నాయి.

# ధరలు పెరుగుదలపై సామాన్యుడిపై పెను భారం

## బి.ఎస్.పి నేత సూదికొండ మాణిక్యాలరావు

పెట్రోల్ డీజిల్ మరియు గ్యాస్ ధరలు పెరుగుదలతో సామాన్యుడిపై పెను భారం పడుతున్నదని బహుజన్ సమాజ్ పార్టీ అనకాపల్లి జిల్లా ఇంచార్జ్ సూదికొండ మాణిక్యాలరావు విమర్శించారు
పెట్రోల్ డీజిల్ మరియు గ్యాస్ ధరలు పెరుగుదల ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా కూడా సామాన్య మధ్యతరగతి ప్రజల మీద అదనపు భారంగా మారుతున్నాయని అన్నారు పెట్రోల్ డీజిల్ మరియు గ్యాస్ ధరలు పెరగడం వల్ల వాటి ప్రభావం నిత్యవసర వస్తువుల మీద కూడా పడుతుందని ఇప్పటికే ఆకాశాన్ని అంటుతున్న ధరలతో సామాన్య పేద మధ్యతరగతి ప్రజల జీవితాలు చాలా కష్టతరంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు
కేంద్ర ప్రభుత్వం ధరల పెరుగుదలను నియంత్రించడంలో దారుణంగా విఫలం అయిందని ఆయన అన్నారు నాలుగు రాష్ట్రాల ఎన్నికల ముందు వరకు దేశ ఆర్థిక పరిస్థితి అంతా బాగానే ఉందంటూ ప్రజలను మభ్యపెట్టిన కేంద్రం ఆయా రాష్ట్రాలు ఎన్నికల తర్వాత పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను పెంచడం దేశ ప్రజలను మోసగించడమే అవుతుందని ఆయన అన్నారు దేశంలోని పేద మధ్యతరగతి ప్రజల మీద పెను భారం మోపే విధంగా ఉన్నటువంటి ధరలను తగ్గించాలని మాణిక్యాలరావు డిమాండ్ చేశారు




# ప్రపంచ తెలుగు మహాసభలకు ఆరిపాక ప్రసాద్ కు ఆహ్వానం.

చైతన్య సారస్వత పరిషత్ సౌజన్యంతో అంతర్జాతీయ సాహిత్య సంస్థ శ్రీశ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో జూన్ 6,7 తేదీలలో రాజమహేంద్రవరంలో జరిగే 7వ ప్రపంచ తెలుగు మహాసభలకు హాజరుకావాల్సిందిగా నాటక రచయిత ఆరిపాక ప్రసాదరావు కు ఆహ్వానం అందింది. ఈ మేరకు శ్రీశ్రీ కళా సంస్థ జాతీయ అధ్యక్షులు జి.ఈశ్వరీ భూషణం నుంచి ఆయనకు లేఖ అందింది. ఈ ఆహ్వానం పట్ల ప్రసాదరావు సంతోషం వ్యక్తం చేశారు. మండలంలోని మల్లు నాయుడు పాలెం గ్రామానికి చెందిన ప్రసాద్ గత 30సంవత్సరాలుగా కళారంగం లో నటుడిగా, రచయితగా, ఆకాశవాణి బి గ్రేడ్ ఆర్టిస్ట్ గా కొనసాగుతూ పలువురి మన్ననలు అందుకున్నారు.ఆయన రచనా వ్యాసంగాన్ని ప్రవృత్తిగా ఎంచుకుని రాజకీయ, సామాజిక చైతన్యంతో ఎన్నో కథలు, కథానికలు రాసి రచయితగా ఉభయ తెలుగు రాష్ట్రాలకు పరిచయస్తులు.గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సాంస్కృతిక శాఖ వారు నిర్వహించిన నవల, కథ,వచననాట కం,ప్రసారమాద్యమాలు రచనావిధానాలు తదితర నవరచయితల అధ్యయనశిభిరాలలో పాల్గొని జ్ఞానపీఠ్ ఆవా ర్డ్ గ్రహీత డాక్టర్ సి. నారా యణ రెడ్డి, ప్రముఖ సినీ నటులు దాదా సాహెబ్ పాల్కె అవార్డు గ్రహీత డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు,ధర్మవరపు సుబ్రహ్మణ్యం తదితర ప్రముఖులు చేతులు మీదుగా ప్రశంసా



పత్రాలు అందుకున్నారు.

RNI No Tel / 2012 /4241
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
23 శనివారం మే 2026

# 'బాహుబలి' బడ్జెట్ గురించి తమన్నా ఆసక్తికర వ్యాఖ్యలు



ఒకప్పుడు టాప్ స్టార్ హీరోల సరసన నటిస్తూ సౌత్ ఇండియాలోనే మోస్ట్ వాంటెడ్ అగ్ర తారగా ఒక వెలుగు వెలిగింది మిల్కీ బ్యూటీ తమన్నా. అయితే, ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ టాలీవుడ్‌కు కాస్త దూరమై, బాలీవుడ్‌లోనే వరుస ప్రాజెక్టులతో బిజీగా గడుపుతోంది. తాజాగా తమన్నా ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో తన కెరీర్‌లోనే బిగ్గెస్ట్ మైల్‌స్టోన్ హిట్‌గా నిలిచిన 'బాహుబలి' చిత్రం గురించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

తమన్నా తన ఇంటర్వ్యూలో బాహుబలి బడ్జెట్, ట్రేడ్ రిస్క్ గురించి ఆసక్తికరమైన విషయాలను పంచుకుంది. "నేటి పరిస్థితులను బట్టి ఒక్కసారి వెనక్కి తిరిగి చూసుకుంటే బాహుబలి కోసం తీసుకున్న ప్రతి నిర్ణయం అద్భుతమైనదిగా అనిపిస్తోంది. కానీ ఆ సినిమా తీస్తున్న సమయంలో ట్రేడ్ లెక్కలు పూర్తిగా భిన్నంగా ఉండేవి. కేవలం ఒక ప్రాంతీయ భాషకు సంబంధించిన సినిమా కోసం ఆ రోజుల్లోనే రూ. 200 కోట్ల బడ్జెట్‌ను ఖర్చు చేయడం సాధారణమైన విషయం కాదు. అప్పటి మార్కెట్ పరిస్థితులను బట్టి వ్యాపార పరంగా చూస్తే.. అది ఫ్లాప్‌కు దారితీసే అత్యంత ప్రమాదకరమైన మార్గం లాగా అనిపించింది. కానీ ఆ రోజుల్లో రాజమౌళి తన విజన్‌ను నమ్మారు. ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఆ చిత్రాన్ని తెరకెక్కించారు కాబట్టే, అంతటి అద్భుతమైన గ్లోబల్ విజయాన్ని సాధించింది. లేదంటే చాలా పెద్ద సమస్యలు ఎదురయ్యేవి" అని తమన్నా జక్కన్న విజన్‌ను కొనియాడింది.

# కంప్లీట్ కొత్త కాన్సెప్ట్ తో సత్యదేవ్.. ఈసారి హిట్ ట్రాక్ ఎక్కేస్తారా?




టాలీవుడ్ లో విభిన్న కథలు, వైవిధ్యమైన పాత్రలు ఎంచుకుంటూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరో సత్యదేవ్ మరో ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్ తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. కెరీర్ స్టార్టింగ్ నుంచి కమర్షియల్ ఫార్ములాకు పరిమితం కాకుండా.. కథలో కొత్తదనం ఉంటే చాలు రిస్క్ తీసుకునే హీరోగా సత్యదేవ్ పేరు సంపాదించుకున్నారు. ఇప్పుడు అదే జోనర్ లో మరో ప్రయోగానికి సిద్ధమయ్యారు. ఆయన హీరోగా తెరకెక్కుతున్న కొత్త చిత్రానికి సమవర్తి అనే పవర్ ఫుల్ టైటిల్ ను ఫిక్స్ చేస్తూ మేకర్స్ ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల చేశారు. ప్రస్తుతం ఆ పోస్టర్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. ఆరంభం సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు అజయ్ నాగ్ ఆ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. మేకర్స్ తెలిపిన వివరాల ప్రకారం ఇది సాధారణ యాక్షన్ సినిమా కాదు. ఎకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్ కాన్సెప్ట్ తో తెరకెక్కుతున్న ఆ మూవీ.. ప్రకృతి, అడవులు, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలను యాక్షన్ డ్రామాతో కలిపి చూపించనుంది. ప్రస్తుతం సమాజంలో చెట్ల నరికివేత, అడవుల నాశనం, మూగజీవుల జీవన సమస్యలు వంటి విషయాలు తీవ్ర చర్చనీయాంశంగా మారుతున్న వేళ.. అలాంటి బ్యాక్ డ్రాప్ తో సినిమా రావడం ఆసక్తికరంగా మారింది. ఇక ఫస్ట్ లుక్ పోస్టర్ విషయానికి వస్తే.. సత్యదేవ్ పూర్తిగా కొత్త అవతార్ లో కనిపిస్తున్నారు. చుట్టూ కత్తులు, గొడ్డళ్లు పట్టుకున్న వ్యక్తులు ఉండగా.. చెవిలో హెడ్‌ఫోన్స్, నోట్లో బీడీతో చాలా కూల్ గా కనిపించిన ఆయన లుక్ సినిమాపై అంచనాలను పెంచుతోంది. సాధారణంగా సత్యదేవ్ ను సీరియస్, ఎమోషనల్ పాత్రల్లో ఎక్కువగా చూసిన ప్రేక్షకులకు.. సమవర్తి మూవీ మాస్ యాక్షన్ టచ్ కొత్త అనుభూతిని ఇవ్వనుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ముఖ్యంగా పోస్టర్ లో కనిపించిన ఇంటెన్స్ బాడీ లాంగ్వేజ్ చూస్తే.. ఈసారి పూర్తి స్థాయి యాక్షన్ మోడ్ లో కనిపించబోతున్నారని అర్థమవుతోంది. అయితే సమవర్తి అనే టైటిల్ కూ ప్రత్యేకమైన అర్థం ఉంది. పురాణాల్లో యమధర్మరాజును సమవర్తి అని పిలుస్తారు. అంటే ఎవరికీ పక్షపాతం లేకుండా సమానంగా తీర్పు చెప్పేవాడు అనే భావన. అదే థీమ్ ను సినిమాలోనూ ఉపయోగిస్తున్నట్లు తెలుస్తోంది. కథలో హీరో పాత్ర న్యాయం కోసం పోరాడే విధంగా ఉండొచ్చని టాక్ వినిపిస్తోంది.సినిమాను రుద్ర పిక్చర్స్, పంచభూత క్రియేషన్స్ బ్యానర్లపై శశిధర్ రెడ్డి, శివ చరణ్ రెడ్డి నిర్మిస్తున్నారు. రాజీవ్ కనకాల, రవీంద్ర విజయ్, మోహన్ భగత్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సంగీతాన్ని సింజిత్ ఎర్రమల్లి అందిస్తున్నారు. ఇప్పటికే సూపర్ స్టార్ మహేష్ బాబు నిర్మాణంలో తెరకెక్కుతున్న రావు బహదూర్ సినిమాపై మంచి అంచనాలు ఉండగా.. ఇప్పుడు సమవర్తితో సత్యదేవ్ మరోసారి తన వైవిధ్యాన్ని చూపించేందుకు సిద్ధమవుతున్నారు. అయితే సత్యదేవ్ కు గతంలో ప్రశంసలు వచ్చినా.. బాక్సాఫీస్ వద్ద భారీ విజయాలు మాత్రం దక్కలేదు. దీంతో ఈసారి కొత్త కాన్సెప్ట్, మాస్ యాక్షన్, పర్యావరణ అంశాలు కలిసి ఆయనకు సరైన కమర్షియల్ హిట్ తీసుకువస్తాయా అన్న ఆసక్తి అభిమానుల్లో నెలకొంది.

# దేవుడు చనిపోతే ఎలా?..

## అందుకే మైఖేల్ జాక్సన్‌ను ద్వేషిస్తున్నా: రామ్ గోపాల్ వర్మ

విలక్షణ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ, పాప్ సామ్రాట్ మైఖేల్ జాక్సన్‌కు భావోద్వేగభరిత నివాళి అర్పించారు. ఇటీవల మైఖేల్ జాక్సన్ బయోపిక్ 'మైఖేల్' చూసిన అనంతరం ఆయన సోషల్ మీడియాలో ఒక సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. జాక్సన్ మరణించి, తను కూడా ఒక సాధారణ మనిషే అని నిరూపించుకున్నందుకు అతడిని ద్వేషిస్తున్నానంటూ తనదైన శైలిలో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సినిమా తనను 2009 జూన్ 25 నాటి భయంకరమైన రోజులోకి తీసుకెళ్లిందని, అందుకే ఆ సినిమాను కూడా ద్వేషిస్తున్నానని వర్మ పేర్కొన్నారు. "ఆ రోజు ఉదయం నిద్రలేవగానే టీవీ స్క్రీన్‌పై 'మైఖేల్ జాక్సన్ ఈజ్ డెడ్' అనే అక్షరాలు కనిపించాయి. చాలా సేపటి వరకు అదొక పీడకల అనుకున్నాను. కానీ, ఏ ఛానల్ మార్చినా అదే వార్త. అసాధ్యం సుసాధ్యమైందని అప్పుడు అర్థమైంది" అంటూ జాక్సన్ మరణవార్త తనను ఎంతగా కలచివేసిందో వర్మ వివరించారు. ఈ సందర్భంగా 1984లో విజయవాడలోని తన ఇంజనీరింగ్ రోజుల నాటి జ్ఞాపకాలను వర్మ గుర్తుచేసుకున్నారు. "ఒక స్నేహితుడు నన్ను బలవంతంగా ఓ పాత వీడియో పార్లర్‌కు తీసుకెళ్లాడు. అక్కడ 'థ్రిల్లర్' వీడియో చూశాను. అది నా కడుపులో గుద్దినట్టు అనిపించింది. అదొక పాట కాదు, డ్యాన్స్ కాదు...




అదొక దాడి. నా కళ్లకు అప్పటివరకు అలవాటైన సాధారణ ప్రపంచాన్ని అది బద్దలుకొట్టింది. ఆ ప్రొడక్షన్, కొరియోగ్రఫీ, ముఖ్యంగా ఆ తుపానుకు కేంద్రమైన జాక్సన్‌ను చూసి ఆశ్చర్యపోయాను. అతడు మనిషిలా కదలలేదు. ఒక మానవాతీత శక్తిలా తెరపై తేలియాడాడు. అతడు దేవుడో లేక దేవుడు సృష్టించిన అద్భుతమో అనిపించింది" అని వర్మ అభివర్ణించారు. 'బిల్లీ జీన్', 'స్మూత్ క్రిమినల్', 'బ్లాక్ ఆర్ వైట్' వంటి జాక్సన్ వీడియోలు తన సినిమా దర్శకత్వానికి, ముఖ్యంగా పాటల చిత్రీకరణకు ఒక బెంచ్‌మార్క్‌గా నిలిచాయని ఆర్జీవీ తెలిపారు. తన కెరీర్‌లో ప్రతి పాట చిత్రీకరణ చర్చలో జాక్సన్ వీడియోల ప్రస్తావన వచ్చేదని గుర్తుచేసుకున్నారు. జాక్సన్ చుట్టూ అల్లుకున్న వివాదాలను తాను ఎప్పుడూ పట్టించుకోలేదని, ఎందుకంటే అతను తన కళ ద్వారా ఆత్మకు అందించిన అనుభూతి ముందు అవన్నీ చాలా చిన్నవని వర్మ అన్నారు. "అలాంటి దేవుడి లాంటి వ్యక్తి, అందరిలాగే మరణించడం ద్వారా నన్ను మోసం చేశాడు. నా కలను పగలగొట్టాడు. అందుకే అతడిని ద్వేషిస్తున్నాను. నువ్వు ఎక్కడున్నా గెలాక్సీల మధ్య మూన్‌వాక్ చేస్తూనే ఉంటావని నాకు తెలుసు. విజయవాడ వీడియో పార్లర్‌లో నువ్వు నాకిచ్చిన ఆ అనుభూతి నేను చనిపోయేవరకు నాతోనే ఉంటుంది" అంటూ వర్మ తన పోస్ట్‌ను ముగించారు.

# చిరంజీవి అభిమానులకు దర్శకుడు బాబీ లేఖ



మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు బాబీ కొల్లి కాంబినేషన్‌లో వస్తున్న 158వ చిత్రం గురువారం హైదరాబాద్‌లో అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమం అనంతరం దర్శకుడు బాబీ, మెగా అభిమానులను ఉద్దేశించి సోషల్ మీడియాలో ఒక భావోద్వేగపూరిత లేఖను విడుదల చేశారు. బ్లాక్‌బస్టర్ విజయం అందిస్తానని, ఇదే తన హామీ అని ఆయన భరోసా ఇచ్చారు.



Dear Co-fans,

The love and energy you showed today was overwhelming. I felt every cheer, every smile and every emotion behind it.

And with that comes responsibility.

Let me tell you, #MEGA158 is being made with one clear intention. To make a film that truly deserves not just THE MEGASTAR we celebrate but also THE GREAT ACTOR generations admire.

For the VINTAGE fans.
For the NEW-AGE audience.
Get ready for HIS RAMPAGE.

- Bobby Kolli

ఈ చిత్ర ప్రారంభోత్సవానికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా హాజరై ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ కొట్టారు. మెగా బ్రదర్ నాగబాబు కూడా ఈ వేడుకలో సందడి చేశారు. కార్యక్రమం ముగిసిన తర్వాత బాబీ తన ఎక్స్ ఖాతాలో అభిమానులకు సందేశమిచ్చారు. "డియర్ సహ అభిమానులారా" అంటూ పోస్ట్ మొదలుపెట్టిన బాబీ, తాను కూడా చిరంజీవికి వీరాభిమానినేనని స్పష్టం చేశారు. "ఈ రోజు మీరు చూపిన ప్రేమ, ఉత్సాహం నన్ను కదిలించింది. దాంతో పాటే నాపై బాధ్యత కూడా పెరిగింది" అని పేర్కొన్నారు."మనం ఆరాధించే మెగాస్టార్‌ను, తరతరాలుగా మెచ్చుకునే గొప్ప నటుడిని గౌరవించేలా ఒక మంచి సినిమా తీయాలన్నదే మా ఉద్దేశం. పాత తరం అభిమానులను, కొత్త తరం ప్రేక్షకులను మెప్పించేలా ఈ చిత్రం ఉంటుంది. మెగా రాంపేజ్‌కు సిద్ధంగా ఉండండి" అని బాబీ తన లేఖలో హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఈ ట్వీట్ మెగా అభిమానుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతూ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# ఒక్క లుక్ తో మాయ చేస్తున్నయానిమల్ బ్యూటీ!

యానిమల్' సినిమాతో నేషనల్ క్రష్‌గా మారిపోయిన బాలీవుడ్ బ్యూటీ త్రిప్తి దిమ్రి.. తన లేటెస్ట్ ఫోటో షూట్‌తో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. సాంప్రదాయ దుస్తుల్లో అదిరిపోయే గ్రేస్‌తో సమ్మర్ స్టైల్ ఇన్‌స్పిరేషన్‌గా నిలిచింది. పచ్చని ప్రకృతి మధ్య, ఎండ కాంతిలో మెరిసిపోతూ అచ్చమైన భారతీయ నారిలా కట్టిపడేసింది. త్రిప్తి ఎలాంటి హెవీ మేకప్ లేకుండా చాలా సింపుల్‌గా కనిపించడానికి ఇష్టపడుతుంది. ఆమె న్యాచురల్ గ్లో, మెరిసే కళ్ళు, ఆకర్షణీయమైన నవ్వే ఈ ఫోటోల్లో మెయిన్ హైలెట్‌గా నిలిచాయి. ఆ విశేషాలు చూద్దాం.

**డ్రెస్సింగ్ స్టైల్ అదిరిపోయిందిగా:**


ఈ ఫోటో షూట్ కోసం త్రిప్తి 'దృష్టి & జహాబియా' అనే లగ్జరీ ఫ్యాషన్ లేబుల్ డిజైన్ చేసిన వైబ్రెంట్ ఎత్నిక్ కో-ఆర్డ్ సెట్ వేసుకుంది. లైమ్ ఎల్లో రంగు స్లీవ్‌లెస్ కుర్తీపై పెద్ద పెద్ద తెల్లటి, గ్రీన్ కలర్ ఫ్లోరల్ డిజైన్లు ఉన్నాయి. ఇక దీనికి కాంబినేషన్‌గా లీఫీ ఎమరాల్డ్ గ్రీన్ కలర్ సిల్క్ దుపట్టాను భుజాలపై వేసుకుని రాయల్ లుక్‌లో మెరిసిపోయింది.


**మొక్కలతో ట్విన్నింగ్:**

బ్యాక్‌గ్రౌండ్‌లో పచ్చటి చెట్లు ఉండటం, త్రిప్తి కూడా గ్రీన్ కలర్ కాంబినేషన్ డ్రెస్ వేసుకోవడంతో ఈ ఫోటోలు చాలా కలర్‌ఫుల్‌గా వచ్చాయి. దీనికి తగ్గట్టుగానే త్రిప్తి తన ఇన్‌స్టాగ్రామ్‌లో "ఈరోజు నా మొక్కలతో ట్విన్నింగ్ చేస్తున్నా" అంటూ పెట్టిన క్యాప్షన్ కూడా ఫ్యాన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంటోంది.

**స్పెషల్ ఎట్రాక్షన్‌గా నిలిచిన జ్యువెలరీ:**

ఈ ట్రెడిషనల్ లుక్‌ను మరింత ఎలివేట్ చేయడానికి త్రిప్తి సిల్వర్ జుమ్కాలను ఎంచుకుంది. పింక్ కలర్ పూసలు ఉన్న మల్టీ లేయర్ సిల్వర్ జుమ్కాలు, చేతికి సిల్వర్ బ్రాస్‌లెట్, వేలికి పెద్ద రింగ్ పెట్టుకుని క్లాస్ లుక్‌తో మాయ చేసేసింది. ఇక పీచ్ టోన్ మేకప్, లైట్ పింక్ లిప్‌స్టిక్‌తో ఆమె అందం మరింత రెట్టింపైంది.





**క్రేజీ సినిమాలతో దూసుకుపోతోంది:**

ప్రస్తుతం త్రిప్తి కెరీర్ ఫుల్ జోష్‌లో సాగుతోంది. రీసెంట్‌గా 'ధడక్ 2', షాహిద్ కపూర్‌తో 'ఓ రోమియో' సినిమాలతో మెప్పించిన ఈ బ్యూటీ.. త్వరలో ఓటీటీలోకి రాబోతోంది. ఇక మాధురీ దీక్షిత్‌తో కలిసి నటించిన కామెడీ థ్రిల్లర్ 'మా బెహన్' జూన్ 4 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుంది. ఇక తెలుగులో రెబల్ స్టార్ ప్రభాస్, సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో వస్తున్న 'స్పిరిట్' సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇవ్వబోతోంది.గ్లామర్ షో మాత్రమే కాదు.. ఇలా పద్ధతిగా, సింపుల్‌గా సాంప్రదాయ లుక్‌లో కనిపించినా త్రిప్తి దిమ్రి లుక్స్‌కు ఫ్యాన్స్ ఫిదా అయిపోవాల్సిందే. తన న్యాచురల్ బ్యూటీతో సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తున్న ఈ 'యానిమల్' బ్యూటీ, రాబోయే రోజుల్లో 'స్పిరిట్' మూవీతో టాలీవుడ్‌ను కూడా ఒక ఊపు ఊపడం ఖాయంగా కనిపిస్తోంది.